సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

విజయనగరం టౌన్ : ఉమ్మడి విజయనగరం జిల్లాల్లోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల/కళాశాలల్లో పార్ట్ టైం ప్రాతిపదికన అతిథి ఉపాధ్యాయులుగా పని చేసేందుకు ఫిజిక్స్ (పార్వతీపురం), హిందీ (సాలూరు) పోస్టులకు అర్హత కలిగిన పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని గురుకుల కన్వీనర్ మాణిక్యం తెలిపారు. కామర్స్ (వియ్యం పేట), ఇంగీషు (భామిని) పోస్టులకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈనెల 25లోగా డైట్ కళాశాల సమీపంలో గల బిఆర్ అంబేద్కర్ గురుకులంలో డెమో కమ్ వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీతో పాటు బిఇడి, టెట్ అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికేట్స్ తో పాటు పైన తెలుపబడిన డెమో కమ్ వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు.

రాజాం, విజయనగరంలో లేబర్‌కోడ్ ఉత్తర్వుల కాపీలను దహనం చేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందే..

సిఐటియు ఆధ్వర్యాన పలుచోట్ల ఉత్తర్వుల కాపీలు దహనం

ప్రజాశక్తి-రాజాం

కార్మిక హక్కులకు, చట్టాలకు తూట్లు పొడుస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాజాంలోని పోనుగుటవలస జంక్షన్‌లో సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉత్తర్వు కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. వాసుదేవరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.సురేష్ మాట్లాడుతూ 29 కార్మిక చట్టాల్ని రద్దు చేసి కార్పొరేట్లకు ఊడిగం చేయడం కోసమే బిజెపి ప్రభుత్వం లేబర్‌కోడ్‌లను తెచ్చిందన్నారు. దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలంగా అనేక త్యాగాలు, ఆందోళనలు, పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను లేకుండా చేయడం దుర్మార్గమన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటిస్థానంలో నాలుగు లేబర్‌కోడ్‌లను అమల్లోకి తెస్తూ శుక్రవారం కేంద్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. దీనివల్ల కార్మికుల హక్కులను కోల్పోవడమే కాకుండా మహిళలు, అసంఘటిత రంగంలో పని చేసే కార్మికుల నిర్దిష్ట అవసరాలను పట్టించుకునే పరిస్థితి ఉండదన్నారు. క్కార్మికుల సంఖ్య పదిమంది కంటే తక్కువ ఉన్న యూనిట్లను తనిఖీల నుంచి మినహాయించారని, దీనివల్ల పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులు మరింత హీనస్థాయికి చేరే ప్రమాదం ఉందని అన్నారు. లేబర్‌కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాటం ఆగదని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా జిల్లా కార్యదర్శి ఎం. త్రినాథ్,యూనియన్ నాయకులు . భుజంగరావు, కంచినాయుడు, శ్రీనివాసరావు, దుర్గారావు, సింహాద్రి, చిట్టి నాయుడు, రాము, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జీవో కాపీలు దహనం

విజయనగరం టౌన్ : లేబర్ కోడ్‌ల అమలును నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం జీవో కాపీలను దహనం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి ఎ.జగన్మోహనరావు మాట్లాడుతూ కార్మిక చట్టాలను,హక్కులను కార్పొరేట్ శక్తులకు బానిసలుగా కార్మికులను చేసే విధంగా లేబర్ కోడ్ లను తీసుకు రావడం దుర్మార్గమని అన్నారు. లేబర్ కోడ్‌లు అమలు వల్ల కనీస వేతనాలు, పని గంటలు, సమాన పనికి సమాన వేతనం, సామాజిక న్యాయం అమలు కావని అన్నారు. మరోవైపు కార్మిక సంఘం నాయకులు పెట్టుకొనివ్వకుండా లేబర్ కోడ్‌లో పేర్కొన్నారని తెలిపారు. ప్రైవేటు,కార్పొరేట్ కంపెనీలు కు అనుగుణంగా చేసిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శేషు, మంగమ్మ, సంతోషి కార్మికులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకస్తూ స్థానిక విద్యుత్ జిల్లా స్టోర్స్ వద్ద శనివారం హమాలీలు నిరసన వ్యక్తం చేసి జిఒ కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కిల్లంపల్లి రామారావు మాట్లాడుతూ కార్మికవర్గం పోరాడి తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లగా ప్రవేశపెట్టడం దుర్మార్గమన్నారు 8గంటల పనిని 10గంటలకు పెంచే చట్టాలను తీసుకువచ్చిందన్నారు. కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు కార్మిక లోకం ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ హమాలీల సంఘం నాయకులు పతివాడ లక్ష్మణరావు, మీసాల లెనిన్, కలిశెట్టి శ్రీను, పతివాడ పెద రాంబాబు, పతివాడ అచ్చం నాయుడు తదితరులు పాల్గొన్నారు

నేటి నుంచి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు

13 జిల్లాల నుంచి 156 మంది క్రీడాకారులు హాజరు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

అండర్ 17 రాష్ట్రస్థాయి బాలికల ఖోఖో పోటీలు ఆదివారం నుంచి మూడు రోజులు పాటు నగరంలోని విజ్జి స్టేడియంలో జరుగనున్నాయి. రాష్ట్రస్థాయి బాలికల పోటీలు విజయనగరంలో జరగడం ఇదే తొలిసారి కావడంతో విద్యాశాఖ ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్ విభాగం ద్వారా ఏర్పాట్లు ఘనంగా చేశారు. రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల నుంచి 156 మంది క్రీడాకారులు, 26 మంది కోచ్‌లు, మేనేజర్లు, 25 మంది రిఫరీలు, 30 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పోటీల నిర్వహణ బాధ్యతను చూడనున్నారు. స్కూల్ గేమ్స్ కార్యదర్శులు గోపాల్, విజయలక్ష్మి ఆధ్వర్యంలో విజ్జి మైదానంలో ఖోఖో మైదానాలు ఇప్పటికే ఏర్పాటు చేశారు. లీగ్, నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు జరగనున్నాయి. రాష్ట్ర పోటీల్లో బాగా ఆడిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి జాతీయ పోటీలకు పంపించనున్నారు. ఫ్లడ్ లైట్లు వెలుగుల్లో ఈ పోటీలు జరగనున్నాయి. మరో వైపు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులకు మూడు రోజుల పాటు ఉండేందుకు కష్పా హై స్కూల్‌లో వసతి ఏర్పాట్లు చేశారు. క్రీడామైదానానికి క్రీడాకారులను తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు పోటీలు జిల్లా వాసులను అలరించ నున్నాయి.

పోటీలను ప్రారంభించనున్న మంత్రి కొండపల్లి

అండర్ 17 బాలికల రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలను ఆదివారం మధ్యాహ్నం నాలుగు గంటలకు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ప్రారంభించనున్నారు. ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్, డిఇఒ హాజరు కానున్నారు. స్కూల్ గేమ్స్ రాష్ట్ర కార్యదర్శి కూడా ఈ పోటీలకు హాజరవుతారు.

రాష్ట్ర పోటీలకు సర్వం సిద్ధం

గోపాల్, విజయలక్ష్మి,స్కూల్ గేమ్స్ కార్యదర్శులు

ఖోఖో పోటీలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్కూల్‌గేమ్స్ గోపాల్, విజయలక్ష్మి తెలిపారు. వసతి, బోజన సదుపాయంతో పాటు, ఆహ్లాదకర వాతావరణంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోటీలు విజయవంతంగా జరిగేలా జిల్లా వాసులు ,క్రీడాకారులు,వ్యాయామ ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.

విజ్జీ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న ఖోఖో కోర్టులు

పారిశ్రామిక అభివృద్ధికి బాటలు

త్వరలో జిల్లాకు ఐటి కంపెనీలు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-కంటోన్మెంట్

విశాఖపట్నంలో జరిగిన సిఐఐ సమ్మిట్ తర్వాత ప్రపంచం మన వైపు చూస్తుందని, రాష్ట్రంలోను, జిల్లాలోను పారిశ్రామిక అభివృద్ధికి బాటలు పడనున్నాయని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు, విజయనగరం జిల్లాకు ఐటి కంపెనీలు వస్తాయని అన్నారు. విజయనగరంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రి శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో వైసిపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, గత ఐదేళ్ల విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం వారు ఏమి చేశారో చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత విశాఖ ఉక్కు కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా రూ.11,400 కోట్ల నిధులు తీసుకొచ్చి పరిశ్రమను గాడిలో పెట్టామని చెప్పారు. విశాఖ ఉక్కుకి సొంత గనులు లేవని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుకూలమైన గనులు లేనందున కేంద్రప్రభుత్వ సంస్థ యన్ఎండిసి నుంచి ముడి ఇనుప ఖనిజం కొంటున్నారని, అర్సిలర్ మిట్టల్ కు పైపులైన్ ద్వారా ముడి ఇనుము యన్ఎండిసి నుంచే వస్తుందని చెప్పారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు వ్యవహారంపై వైసిపి నాయకులు విమర్శలు చేస్తున్నారని, వారి హయాంలో ఏం జరిగిందో ఒకసారి ఆలోచించి మాట్లాడితే బాగుండేదని హితవు పలికారు. వైసిపి పాలనలో ధాన్యం కొనుగోలు సందర్భంగా రైతుల నుంచి బస్తాకు ఐదు కేజీలు అదనంగా తీసుకున్న మాట వాస్తవం కాదా అని మంత్రి ప్రశ్నించారు. ఈ ఏడాది విజయనగరం జిల్లాలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొలుగోలు చెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, రైతులకు ఎక్కడా ఇబ్బంది రాకుండా ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. విజయనగరం జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుతో త్వరలో భారీగా ఉద్యోగాలు రాబోతున్నాయని మంత్రి అన్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పీడీ శ్రీనివాస పాణి

ఎస్‌హెచ్‌జిలు మరింత బలపడాలి

ప్రజాశక్తి-విజయనగరం కోట

సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు మరింత బలపడాలని డిఆర్‌డిఎ పీడీ డి.శ్రీనివాస పాణి అన్నారు. ఈనెల 20 నుంచి డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో ప్రాంతీయ స్థాయి శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల సిబ్బంది వార్షిక కార్యాచరణ ప్రణాళిక శిక్షణ కార్యక్రమం జరుగుతోంది. శనివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో పీడీ మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జి రూపాన్ని కోల్పోకుండా, నిర్వీర్యం కాకుండా బలంగా ఉందంటే సంస్థగత నిర్మాణం బాగుండటం వల్లే సాధ్యపడిందన్నారు. సంస్థలకు కావలసిన అప్పులు ఎంసిపి పద్దతిలో సభ్యులకు కావాల్సిన సమయంలో అవసరం మేరకు మాత్రమే రుణాలు అందిస్తున్నామన్నారు. ఆలా కాకుండా కొత్త పద్దతిలో అప్పులు ఇచ్చే విధానం ఈ ఏడాది నుంచి అమలు చేయాలన్నారు. సభ్యుల జీవన విధానంలో మార్పు తెచ్చేందుకు ఈ శిక్షణ ఉపయోగ పడుతుందని అన్నారు. చిత్తశుద్ధి తో పని చేసి ఈ ప్రణాళికలు క్షేత్ర స్థాయి లో అమలు చేయాలన్నారు. శిక్షణలో సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొన్నారు.

వైసిపి కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - గజపతినగరం

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ వైసిపి ఆధ్వర్యాన శనివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య పిలుపుమేరకు స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద జెడ్‌పిటిసి సభ్యులు గార తవుడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో పాటు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ ఉద్యమానికి మద్దతు తెలిపారు. ప్రభుత్వ వైద్యం. విద్య పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ఈ సంతకాలను ప్రభుత్వానికి పంపనున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బెల్లాన త్రినాధరావు, కరణం ఆదినారాయణ, మండల సురేష్, గేదెల జగదీష్, క్రరి రామునాయుడు, మధుపాడ సర్పంచ్ పైడుపునాయుడు, రంగు పురం సర్పంచ్ లక్ష్మణరావు, పాతబగ్గాం ఎంపిటిసి ప్రతినిధి పప్పల గురునాయుడు, కాలం రాజుపేట సర్పంచ్ గేదెల ఈశ్వరరావు, కెంగువ సర్పంచ్ ప్రతినిధి లెంక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సంతకాలు సేకరిస్తున్న వైసిపి నాయకులు

ఉద్యోగుల బకాయిల సాధనకు కృషి

ఎపి జెఎసి చైర్మన్ బొప్పరాజు

ప్రజాశక్తి-కంటోన్మెంట్

ఉద్యోగుల బకాయిల సాధనకు కృషి చేస్తున్నట్లు ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర చైర్మన్, రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన జిల్లాకు వచ్చిన సందర్భంగా స్థానిక రెవెన్యూ హోంలో పలు సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. అన్ని శాఖల సంఘాల నాయకులు, ఉద్యోగులు ఐకమత్యంతో కలిసి ఉండాలని, సమస్యల పరిష్కారానికి పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎపిఆర్ఎస్ఎ కార్యదర్శి గోవింద, కార్యదర్శి సూర్య, రెవిన్యూ సంఘం నాయకులు, రెవెన్యూ ఉద్యోగులు, జెఎసి భాగస్వామ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

ఔషధ నిపుణుల పాత్ర ప్రశంసనీయం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఔషధ నిపుణుల పాత్ర ప్రశంసనీయమని జెఎన్‌టియు జివి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వివి సుబ్బారావు అన్నారు. జెఎన్‌టియు జివి ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్‌లో ఫార్మసీ ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ వి.వి సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఈ ఏడాది టీకాలపై అవగాహన కల్పించే ఔషధ నిపుణులు, ఫార్మసిస్టుల ప్రాముఖ్యతగా ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. టీకాల ప్రాముఖ్యత, వ్యక్తిగత ఆరోగ్య అవసరాలు, జీవనశైలి మార్పులు, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. రిజిస్ట్రార్, ప్రొఫెసర్ జి.జయసుమ మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణలో ముందస్తు జాగ్రత్తలను, ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఇన్చార్జ్ , ఫార్మసీకో-ఆర్డినేటర్,అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

టీకాల ప్రాముఖ్యతపై ప్రజల్లో చైతన్యం

మహారాజా ఫార్మసీ కాలేజీలో నేషనల్ ఫార్మసీ వీక్ కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎం.రామయ్య తెలిపారు. టీకాల ప్రాముఖ్యత, వ్యాధి నివారణలో ఫార్మసిస్టుల కీలక పాత్రపై విద్యార్థులు, ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం టీకాలు ప్రజల ఆరోగ్య కవచం' అనే సందేశంతో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పించారు.

25న విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలోని విటి అగ్రహారం విద్యుత్తు ఉపకేంద్రంలో సుమారు రూ.9కోట్ల వ్యయంతో చేపడుతున్న 50మెగా వాట్‌ల పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు కారణంగా ఈనెల 25న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా పలు ప్రాంతాల్లో నిలిచి పోతుందని నిలిచిపోతుందని ఇఇ పి.త్రినాధరావు తెలిపారు. విజయ నగరంలో గల 20 ఎపి ఈపిడిసియల్ 33/11కెవి ఉపకేంద్రాలకు ఇతర ప్రాంతంలో (గరివిడి, పైడి భీమవరం, ఆనందపురం) గల 132/33 కెవి ఉప కేంద్రంల నుండి విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ప్రజలు సహకరించాలని కోరారు.

రక్తదానం అలవాటుగా మారాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-విజయనగరంకోట

ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడం అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు కోరారు. ఈనెల 24న తన పుట్టినరోజు నేపథ్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే అదితి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రక్తదానం అనేది అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఎందరికో ప్రాణాలు కాపాతుందన్నారు. రక్తం ఇవ్వడం వలన ఆరోగ్యం ఇంకా మెరుగుపడుతుందని తెలిపారు అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం పలువురి ప్రాణాలు కాపాడుతుందన్నారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు గంటా రవి, ప్రధాన కార్యదర్శి కోదండరాం, మండల పార్టీ అధ్యక్షులు గంటా పోలినాయుడు, ప్రధాన కార్యదర్శి పాసి అప్పలనాయుడు, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, మహిళ పార్లమెంట్ అధ్యక్షులు అనురాధ బేగం, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ బొద్దల నర్సింగ రావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, జొన్నవలస, పినవేలి ఎంపిటిసిలు రాజేష్ బాబు, శ్రీనివాసరావు , మండల పార్టీ సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదాతను అభినందిస్తున్న ఎమ్మెల్యే అదితి

మత్తు పదార్థాలు లేని సమాజమే లక్ష్యం

అభ్యుదయం సైకిల్‌యాత్రతో అవగాహన కార్యక్రమాలు

ప్రజాశక్తి-గంట్యాడ, శృంగవరపుకోట

మాదక ద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా విశాఖపట్నం రేంజ్ పరిధిలో ప్రారంభించిన అభ్యుదయం సైకిల్ యాత్ర శనివారం ఎస్.కోట, గంట్యాడ మండలాల్లో కొనసాగింది. ఎస్.కోటలో సైకిల్ ర్యాలీని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆకుల డిపో వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అక్కడ విద్యార్థులు, యువతతో ఏర్పాటు చేసిన 1972 ఆకారం, సంకల్ప రథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అక్కడ నుండి అభ్యుదయం సైకిల్ ర్యాలీ కోలాటాలు, బల్ల వేషాలు, వాయిద్యాలు, డిజెల నడుమ ఎన్ సి సి విద్యార్థులతో కలిసి దేవి బొమ్మ జంక్షన్ వద్దకు చేరుకుంది. దేవి బొమ్మ జంక్షన్ వద్ద వివేకానంద కళాశాల విద్యార్థులతో గంజాయి, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యువతను మత్తు పదార్థాల నుండి రక్షించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక అనేక అవగాహన కార్యక్రమాలను చేపడుతుందన్నారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు విద్యాసంస్థలను మత్తు రహిత ప్రాంతాలుగా మార్చడం అవసరం అన్నారు. ప్రజలు గంజాయి, ఇతర అసాంఘిక కార్యక్రమాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే 1972కు, 100/112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. అనంతరం బొడ్డవర జంక్షన్, కిల్తంపాలెం మీదుగా గంట్యాడ మండలంలోకి ప్రవేశించిన ర్యాలీకి విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణ రావు, రూరల్ ఎస్ఐ అశోక్ కుమార్ స్వాగతం పలికారు. విజయనగరంలో అయ్యన్నపేట వద్ద డిఎస్‌పి ఆర్.గోవిందరావు, 1వ పట్టణ సిఐ ఆర్‌విఆర్‌కె చౌదరి, ట్రాఫిక్ సిఐ సి.హెచ్.సూరినాయుడు, ఎస్ఐలు సైకిల్ యాత్రకు స్వాగతం పలికారు.

సైకిల్‌యాత్రకు గంట్యాడ వద్ద స్వాగతం పలుకుతున్న పోలీసులు

నివాసమున్నచోటే పట్టాలివ్వాలి

సిపిఎం నగర కార్యదర్శి శంకరరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పట్టణాల్లో నివాసం ఉంటున్న పేదలకు వారు నివాసం ఉన్న చోటే పట్టాలిచ్చి, ఇళ్లమంజూరు చేయాలని కోరుతూ ఈనెల 24 న చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు తెలిపారు. స్థానిక పూల్‌బాగ్‌లో శనివారం నిర్వహించిన ప్రచారం సందర్భంగా చలో కలెక్టరేట్ కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇళ్లు కడతామని రాష్ట్ర ప్రభుత్వం జీవో 30ను విడుదల చేసి ఏడాదైనా అమలు చేయలేదన్నారు. నపగరంలో రామకృష్ణానగర్, ఎల్‌బిజి నగర్, గురజాడనగర్, వినాయకనగర్, జొన్నగుడ్డి, బుంగవీధి, పూల్‌బాగ్ పీజీ కాలేజి ఎదురుగా, గంజిపేట, గొడగల వీధి, స్టేడియంపేట, నల్లచెరువు, దాసన్న పేట ఎర్రచెరువులో పేదలు దశాబ్దాలుగా నివాసం ఉంటున్నా నేటికీ వారికి పట్టాలు ఇవ్వలేదన్నారు. తక్షణమే పట్టాలిచ్చి ఇళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ నాయకులు వ.రి. రామచంద్ర రావు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు శంకర్రావు

ఎంఎస్‌ఎంఇ పార్కు - గిరిజనుల ఆందోళన

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ఓవైపు ఎంఎస్‌ఎంఇ పార్కు ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామంటూ ప్రభుత్వం భూమి గుర్తింపు... మరోవైపు లేని ఉద్యోగాల సంగతి ఏమో గానీ తమ జీవితాలతో ఆడుకోవద్దంటూ గిరిజనుల ఆందోళన. దీంతో, రామభద్రపురం మండలం మిర్తివలస పంచాయతీ పరిధిలోని కాకర్లవలస, కారేడువలసలో భూమి గుర్తింపు, చదును ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా చర్చినీయాంశమైంది. నియోజకవర్గానికో ఎంఎస్‌ఎంఇ పార్కు పేరిట ఇక్కడ 130 ఎకరాలకు పైగా భూమిని గుర్తించిన సంగతి విధితమే. ఈ భూములను చదును చేసేందుకు ఈనెల 18న పొక్లెయినర్లతో వెళ్లిన అధికారులు, సిబ్బందిని స్థానిక గిరిజనులు అడ్డుకున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. ఈ గ్రామాల్లో సుమారు 50 గిరిజన కుటుంబాలు ఉన్నాయి. ప్రభుత్వం ఎంఎస్‌ఎంఇ పార్కుకోసం గుర్తించిన 150 ఎకరాల భూమిలో ఆయా గిరిజన కుటుంబాలు వ్యవసాయం, ఫలసాయంతో జీవనం పొందుతున్నాయి. ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న, మామిడి, జీడి మామిడి వంటి పంటలు సాగు చేసుకుంటూ జీవనం వెళ్లదీస్తున్నారు. తమ సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోకపోయినప్పటికీ రెక్కల కష్టంతోనే బతుకీడుస్తున్నామని, ఉన్నట్టుండి తమ పొట్టకొడితే ఎక్కడికి వెళ్లిపోతామని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లూ తమ గ్రామాలకు కనీసం పక్కారోడ్లు గానీ, గ్రామాల్లో కాలువలు గానీ నిర్మించలేదని, ఇప్పుడు తమ పొట్టకొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని వీరంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్కుగా గుర్తించినప్పటి నుంచీ వీరంతా జీవనోపాధి కోల్పోతామంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ వినిపించుకోని యంత్రాంగం జూలైలోనే ఎటువంటి నోటీసులూ ఇవ్వకుండా ఏపుగా పెరుగుతున్న మొక్కజొన్న, పత్తి తదితర పంటలను జెసిబిలతో తొలగించింది. దీనిపై అప్పట్లో సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, అటు స్థానిక సర్పంచి రాంబాబు కూడా స్పందించారు. పరిశ్రమల పేరిట అమాయక గిరిజనులను మోసం చేయడం సరికాదని, చిత్తశుద్ధి ఉంటే దశాబ్దాల తరబడి ఖాళీగా ఉండిపోయిన బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని వీరి వాదన. ఎత్తుపల్లాలుగా వున్న కొండవాలు ప్రాంతాన్ని తమ తాత తండ్రుల నుంచి కష్టపడి వ్యవసాయ యోగ్యంగా తయారు చేసుకున్నామని, ఇప్పటికిప్పుడు భూములు లాగేసుకుంటే ఎలా బతుకుతామని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో గడిచిన నెలరోజుల్లో సిపిఎం ఆధ్వర్యాన తహశీల్దార్, ఆర్‌డిఒ, కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టిన సంగతి విధితమే. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదు. 2017లోనే అప్పటి టిడిపి ప్రభుత్వం సుమారు 187 ఎకరాల భూమిని రూ.7.48కోట్లకు ఎపిఐఐసికి విక్రయించిందని అధికార యంత్రాంగం చెబుతోంది. ఈ విషయం తమకెప్పుడూ చెప్పలేదని గిరిజనులు వాపోతున్నారు. కనీసం ఎపిఐఐసి బోర్డు కూడా ఏర్పాటు చేయకుండా ఇప్పటికిప్పుడు గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములను పరిశ్రమల కోసం లాక్కుంటామనడం ఎంత వరకు సమంజసమని మండల వాసులంతా ముక్కున వేలేసుకుం టున్నారు. ఈ నేపథ్యంలో సిపిఎం, వైసిపి వెన్నుదన్నుతో ప్రజాపోరాటానికి గిరిజనులు సిద్ధమౌతున్నారు. ఇదే అదునుగా ప్రభుత్వం కూడా గిరిజనుల పోరాటంపై ఉక్కుపాదం మోపింది. ఆందోళన చేస్తే అరెస్టు చేస్తామన్నట్టుగా వ్యవహరిస్తుండడంతో గిరిజనులు తమకు జరిగిన అన్యాయంపై మాట్లాడాలంటేనే పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వస్తోంది. ఇప్పటికైనా గిరిజనుల పొట్టకొట్టే ఆలోచన విరమించు కోవాలని, లేదంటే గిరిజనులకు అండగా నిలిచి పోరాటాన్ని జిల్లా వ్యాప్తంగా చేస్తామని సిపిఎం నాయకులు చెబుతున్నారు. మరోవైపు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ వైఖరిపై చర్చనడుస్తోంది. లేని ఉద్యోగాల కోసం గిరిజనుల జీవితం నాశనం చేయడం సరికాదని వాదనలు వినిపిస్తున్నాయి.

రోడ్లు, కాలువలు నిర్మించాలి

బొబ్బిలి: పట్టణంలోని 19వ వార్డులోని జూబ్లీ రోడ్డు, దాసరి వీధిలో రోడ్లు, కాలువలు నిర్మించాలని ఆ వార్డు జనసేన ఇంచార్జి కె. సురేష్ కోరారు. రోడ్లు, కాలువల సమస్య పరిష్కరించాలని శనివారం మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు, కమిషనర్ రామలక్ష్మికు వినతిపత్రం అందజేశారు. రోడ్లు, కాలువలు పాడైపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పాడైపోయిన రోడ్లు, కాలువలు బాగు చేసి నూతన రోడ్లు, కాలువలు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

ఘనంగా ఇసిసి డే

వేపాడ: వియ్యంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఎస్‌కెఆర్‌పురం సెక్టర్‌లోని బొద్దాం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఇసిసి డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు పిల్లల అభివృద్ధి వైవిధ్యంలో మానసిక అభివృద్ధి, శరీరక అభివృద్ధి, భాషాభివృద్ధి, మేధాభివృద్ధి గురించి వివరించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పి.భాగ్యవతి, డి.అరుణశ్రీ, రెండు సెక్టార్ల సంబంధించిన కార్యకర్తలు పాల్గొన్నారు.

బొంతలకోటికి డాక్టరేట్

బొబ్బిలి: తూర్పు భాగవతంపై అధ్యయనం చేసిన పాఠాల పెట్టి ఉపశలం తూర్పు భాగవతం శిక్షణ ఇస్తున్న కోమటిపల్లికి చెందిన కళాకారుడు బొంతలకోటి శంకరరావు డాక్టరేట్ పట్టా అందుకున్నారు. బెంగుళూరుకు చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ ఉత్తర్వులు మేరకు బెంగుళూరులో నిర్వహించిన శంకరరావుకు డాక్టరేట్ పట్టాను రిజిస్ట్రార్ గోపాలకృష్ణ, కన్నడ చలన చిత్ర దర్శకుడు అశ్వత్థామ అందించారు. తనకు డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందని శంకరరావు అన్నారు.

3న ఏపి ఎన్‌జిఒ ఎన్నికలు

నెల్లిమర్ల: వచ్చే నెల 3న ఏపి ఎన్‌జిఒ అసోసియేషన్ నెల్లిమర్ల తాలూకా యూనిట్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు విజయనగరం పట్టణ శాఖ అధ్యక్షులు వై. ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 26న నామినేషన్ స్వీకరణ ఉంటుందన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. కాగా ఎన్నికల అధికారులుగా విజయనగరం ఎన్‌జిఒ అసోసియేషన్ సభ్యులు వై.ఆనంద్ కుమార్, ఎం.శ్రీనివాసరావు వ్యవహరిస్తారన్నారు. నెల్లిమర్ల, గుర్ల మండలాల్లో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులందరూ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మత్స్యకార సొసైటీ అధ్యక్షులుగా పాపారావు

నెల్లిమర్ల: సారిపల్లి పరదేశమ్మ స్వదేశీ మత్స్య సహకార సంఘం అధ్యక్షులుగా సింగిడి పాపారావు, ఉపాధ్యక్షులుగా సింగిడి దేవ్ ఎన్నికయ్యారు. శనివారం వారిని మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మార్క్‌ఫెడ్ చైర్మన్, టిడిపి నియోజకవర్గం ఇంచార్జి కర్రోతు బంగార్రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, మాజీ జెడ్‌పిటిసి ఆకిరి ప్రసాద్, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సారిపల్లి బాబురావు తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రతీ ప్రయాణం గమ్యానికి చేరేలా ఉండాలి

రేగిడి: మీ ప్రతీ ప్రయాణం గమ్యానికి మాత్రమే చేరేలా ఉండాలని ఎస్ఐ బాలకృష్ణ అన్నారు. రోడ్ సేఫ్టీలో భాగంగా స్థానిక పోలీస్ సిబ్బంది, జిఎంఎస్‌కే సిబ్బంది, స్థానిక యూత్, ప్రజలు సహకారంతో అచ్చాగారపురం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ప్రాణాపాయం నుంచి తప్పిస్తుందన్నారు. వాహనదారులు రోడ్డు భద్రతను పాటించేలా ఉండాలన్నారు. అధిక స్పీడు కారణంగా ప్రమాదాలు జరుగుతాయని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల ద్వారా తీసుకు వెళ్లరాదని చెప్పారు.

సాదాసీదాగా మండల సమావేశం

బొబ్బిలిరూరల్: ఎంపిపి సంబంగి లక్ష్మి ఆధ్వర్యంలో శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సందర్భంగా ఎ.ఒ. యం.శ్యాంసుందర్ మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఏవిధమైనా ఇబ్బందులు లేకుండా ఆయా రైతు సేవా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ రవికుమార్, డిప్యూటీ ఎంపిడిఒ భాస్కరరావు, జెడ్‌పిటిసి శాంతకుమారి, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

మరో పుట్టపర్తి 'శ్రీ సత్య సాయి దివ్యామృతం'

మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు

శృంగవరపుకోట: మండలంలోని చిన్నకండేపల్లి వద్ద సాయి పల్లెలో గల శ్రీ సత్య సాయి దివ్యామృతం మరో పుట్టపర్తి కానుందని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. శ్రీసత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా సాయిపల్లెలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, డిసిఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి పల్లెలో గల సత్య సాయి దివ్య అమృతంలో ప్రతిరోజు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని, కేన్సర్ సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కుమార్ బాబా ఆధ్వర్యంలో నవోదయ, గురుకుల పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. మండలంలోని అలుగుబిల్లి గ్రామానికి ఆర్వో ప్లాంట్‌ను అందజేశారు.

జవాను కుటుంబానికి జెడ్‌పి చైర్మన్ పరామర్శ

మెరకముడిదాం: మండలం ఇటీవల గొల్లలవలస గ్రామానికి చెందిన జవాన్ అడ్డూరి దుర్గాప్రసాద్ ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం విధితమే. ఈ విషయం తెలిసి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శనివారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వీర జవాన్ దుర్గాప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను ఓదర్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిరివూరి వెంకటరమణ రాజు, ఎంపిపి ప్రతినిధి వేణు, వైసిపి మండల అధ్యక్షులు వెంకట్రావు పాల్గొన్నారు.

పంటలపై రైతులకు శిక్షణ

కొత్తవలస: మండలంలోని దెందేరు, వీరభద్రపురం గ్రామాలలో శనివారం మామిడి, జీడిమామిడి, బొప్పాయి, పూలు, కూరగాయల పంటలపై రైతులకు ఉద్యాన శాఖ అధికారి పి.పద్మ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రస్తకుంటబాయి కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త ఎస్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ మామిడిలో ఎరువుల యాజమాన్యం, పూత, పిందె సమయంలో తెగుళ్లు, చీడ పీడల నివారణ గూర్చి వివరించారు. కాయ నిమ్మ కాయ సైజ్‌లో ఉండేటప్పుడు పండ్ల తొడిమలను కట్టినట్లయితే పండు ఈగ, గుదపుచ్చు పురుగు, బూడిద తెగలను సమర్థవంతంగా అరికట్టవచ్చనని తెలిపారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి జీవ ఎరువులు వాడుకోవాలని రైతులకు వివరించారు. అంతర పంటలుగా అనాస, పెసలు, మినుములు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిటిసిలు, గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయ, హార్టికల్చర్ సహాయకులు జ్యోతి, మౌనిక, రవి ప్రకాష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించాలి

ప్రజాశక్తి- రాజాం

వృద్ధుని పరీక్షిస్తున్న డాక్టర్ సిద్ధేశ్వరి

ప్రతి గ్రామంలో కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించాలని బొద్దాం పిహెచ్‌సి డాక్టర్ సిద్ధేశ్వరి అన్నారు. జాతీయ కుష్టు నివారణ కార్యక్రమంలో భాగంగా ఆశా వర్కర్లు గుర్తించి వ్యాధి అనుమానితులను ఆమె శనివారం ఆగూరు సచివాలయంలో పరీక్షించి వ్యాధి లేదని నిర్ధారించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకూ గ్రామాల్లో కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్ఎస్ కిరణ్‌కుమారి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కెజిబివిని సందర్శించిన డిఐఇఒ

ప్రజాశక్తి- మెరకముడిదాం

స్థానిక కెజిబివి పాఠశాలను జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖాధికారి ఎస్.తవిటినాయుడు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత అయ్యే విధంగా రాబోయే పరీక్షల కోసం సంసిద్ధం చేయాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉత్తీర్ణలు అవ్వడమే కాకుండా పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు మెటీరియల్ ఇచ్చి ప్రత్యేక తరగతులు నిర్వహణపైన ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గౌశ్య బేగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా జాబ్‌కార్డులు

ప్రజాశక్తి- వేపాడ

ఉపాధి హామీ గ్రామ సభల ద్వారా గ్రామాల్లో పనులను గుర్తించుకోవడంతో పాటు జాబ్‌కార్డులు కావాల్సిన వారిని గుర్తించాలని ఎపిఒ ఆదిలక్ష్మి అన్నారు. మండలంలోని కుంపల్లి గ్రామంలో శనివారం ఉపాధి హామీ గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 29 పంచాయతీల్లోనూ గ్రామ సభలు నిర్వహించామన్నారు. ఈ గ్రామ సభలో కొత్త జాబుకార్డు కోసం దరఖాస్తు స్వీకరణ, ఇకెవైసి జాబ్ కార్డుల పునఃపరిశీలన చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి డి.సత్యవంతుడు, సర్పంచ్ లవుడు అరుణ, పంచాయతీ కార్యదర్శి కమలా పాల్గొన్నారు.

నెల్లిమర్ల: మండలంలో పలు గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ఉపాధి కార్మికులు,

నెల్లిమర్ల: గ్రామసభలో మాట్లాడుతున్న ఎపిఒ రామారావు

జాబ్ కార్డులు, పనులు కావలసిన వారిని గుర్తించి నట్లు ఎపిఒ రామారావు తెలిపారు. సీతారాముని పేట గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ పంచాయతీలో జాబ్ కార్డులు తీసుకొని చనిపోయిన వారు పేర్లు చదివి గుర్తించడం, పంచాయతీలో కొత్త జాబ్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకోవడం, ఉపాదిహామీ పనులు కోసం దరఖాస్తులు తీసుకోవటం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధి కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బొబ్బిలిరూరల్: మండలంలోని పలు పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. జియెస్ఆర్ పురంలో ఎపిఒ లక్ష్మీ పతిరాజు మాట్లాడుతూ జాబ్ కార్డు దారులు వలసవెళ్లిన, మృతి చెందిన వారి వివరాలు గ్రామాల్లో చదివి వినిపిస్తామని అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో అడిగిన వారందరికీ జాబ్ కార్డు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నీకల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సంతకవిటి: మండల పరిధిలోని 34 పంచాయతీల నుంచి 320 కొత్త ఉపాధి హామీ జాబ్ కార్డుల కోసం వినతులను పరిశీలిస్తున్నట్లు ఎపిఒ ఆర్.హరినాథ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఇప్పటికే నమోదు చేసుకుని, సాంకేతిక కారణాల వల్ల జాబ్ కార్డులు డిలీట్ అయిన ఉపాధి వేతనదారులకు కొత్త జాబ్ కార్డులు జారీ చేయడానికి, గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించామన్నారు. అర్హులైన ప్రతి ఉపాధి వేతనదారుడుకి ప్రయోజనాలు చేరేలా చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం కొత్త కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

రేగిడి: ఇప్పటికే మృతి చెందిన కూలీల జాబు కార్డు తొలగించి, అర్హులకు జాబు కార్డులు ఇవ్వాలని వైస్ ఎంపిపి వావిలపల్లి జగన్మోహన్‌రావు, ఎపిడి చంద్రకుమారికి కోరారు. బూరాడలో ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహించారు. మృతి చెందిన వారి వివరాలు తీసుకొని తొలగించేలా చర్యలు తీసుకుంటామని ఎపిడి హామీ ఇచ్చారు. అర్హులకు నూతన జాబు కార్డులు త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎపిఒ సంకాబత్తుల హరినాధకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగభూషణరావు, కోర్స్ డైరెక్టర్ చిన్నంనాయుడు, నాగభూషణం, శంకర్, విజయరత్నం నాయుడు సెక్రెటరీ, ఉపాధి సిబ్బంది గ్రామ ప్రజలు వేతనదారులు పాల్గొన్నారు.

బాడంగి: సభలో మాట్లాడుతున్న ఎపిఒ సాయిరాం

బాడంగి: బాడంగి గ్రామ పంచాయతీలో ఎపిఒ సాయిరాం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ఎంపిడిఒ రామకృష్ణ పాల్గొని అర్హులైన వారందికీ జాబ్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఇకెవైసీ చేయించుకోవాలని సూచించారు. సర్పంచ్ కండి రమేష్, సెక్రటరీ మరడనా ధనుంజయ్ నాయుడు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- గంట్యాడ

మండలంలోని రేగుబిల్లి, పెంట శ్రీరాంపురం గ్రామాల్లో శనిరవారం టిడిపి మండల అధ్యక్షులు కొండపల్లి భాస్కర నాయుడు, టిడిపి నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు ప్రతీ రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు ధాన్యం అమ్మిన తరువాత రెండు వారాల్లో రైతుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పలవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ రంది చిన్న రామునాయుడు, గంట్యాడ పిఎసిఎస్ అధ్యక్షులు బూడి అప్పలనాయుడు, మండల కమిటీ అధ్యక్షులు పెళ్లి వెంకటరావు, యూనిట్ కోకన్వీనర్ బండారు రమేష్, మాజీ వైస్ ఎంపిపి రంది రాము, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

జామి: మండల కేంద్రంలోని పిఎసిఎస్‌లో ఎంపిడిఒ నీలం అప్పలనాయుడు శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు అన్ని రైతు సేవా కేంద్రాలు క్లస్టర్స్‌లో ప్రారంభమయ్యాయని, రైతులు అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

కోరారు. ప్రభుత్వం సాధారణ రకానికి క్వింటా రూ.2369, గ్రేడ్ ఏ రకానికి రూ.2389 పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోలు రవాణాకు వాడే వాహనాలకు జిపిఎస్ పరికరం ఉండాలని, వాటి కోసం అధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ పూర్ణిమ, ఇంచార్జి తహశీల్దార్ మూర్తి, పిఎసిఎస్ ప్రెసిడెంట్ రాజు, టిడిపి మండల అధ్యక్షులు వర్రి రమణ, సిఇఒ రామునాయుడు, జామి విఎఎలు కృష్ణ, వహీదా, వరలక్ష్మి, ధాన్యం కొనుగోలు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

ప్రజాశక్తి- బొబ్బిలి

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 3 వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో ఐదేళ్ల క్రితం నవంబరు 26న జరిగిన రైతు ఉద్యమంలో సుమారు 736 మంది అమరులయ్యారని, ఈ నేపథ్యంలో బిజెపి ప్రభుత్వం రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిఐటియు నాయకులు పి.శంకర్రావు, ఎఐటియుసి నాయకులు ఎం.శ్రీనివాసరావు, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎం.గోపాలం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలు, రైతు సంక్షేమ సంఘం నాయకులు వేమిరెడ్డి లక్ష్మి నాయుడు కోరారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో వారు శనివారం మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా కేంద్ర ప్రభుత్వం ద్రోహపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. మొత్తం విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుపరం చేసే విద్యుత్తు చట్టాన్ని అమలు చేస్తుందన్నారు. కార్పొరేట్ల కోసం తగిన నష్టపరిహారం ఇవ్వకుండా భూసేకరణకు పూనుకుందన్నారు. ఈ ఏడాది యూరియా కొరత, బ్లాక్ మార్కెటింగ్, పంటలకు కనీస మద్దతు ధరలు కూడా లేకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు రైతాంగాన్ని మరింత కుంగదీశాయన్నారు. బాధితులకు నష్టపరిహారం, పంటల బీమా నామమాత్రమయ్యాయన్నారు.

29 లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలులోకి వస్తున్నాయని ఇది దేశంలో కార్మిక వర్గాన్ని కార్పొరేట్ యాజమాన్యాల రక్తదాహానికి రహదారులుగా వేస్తున్నట్టేనని అన్నారు. ఈ స్థితిలో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదికలు నవంబర్ 26న దేశ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సామూహిక నిరసనలు చేపట్టాలని నిర్ణయించిందని జిల్లాలో కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో రైతులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొవాలని కోరారు.

రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

ప్రజాశక్తి- శృంగవరపుకోట

విధి నిర్వహణలో బ్రెయిన్ స్ట్రోక్ వల్ల మరణించిన ఎండిఎం కార్మికురాలు బి.విమలకు ప్రభుత్వం రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు సుధారాణి డిమాండ్ చేశారు. మరణించిన విమల మృతదేహానికి శనివారం ఆమె నివాళులు అర్పించారు. అనంతరం సుధారాణి మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలుగా పనిచేస్తూ విధి నిర్వహణలో బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విసమించడంతో విశాఖ కెజిహెచ్‌కు తరలించారని అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఆమె మృతి చెందిందని చెప్పారు. విమల భర్తకు దూరంగా ఉంటూ మధ్యాహ్న భోజన కార్మికురాలుగా పనిచేస్తూ ఇద్దరు కుమార్తెలను, ఒక కుమారుడను పోషిస్తూ జీవనం సాగిస్తున్నారని బిల్లులు సరిగా రాకపోవడం ప్రభుత్వం జీతం సక్రమంగా విడుదల చేయకపోవడం రాజకీయ వేధింపులు వల్లనే విమలకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగ భద్రత కల్పించి సకాలంలో బిల్లులు చెల్లించి జీతాలు పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ, జిల్లా కమిటీ సభ్యుడు ముత్యాలు, గౌరీ, సన్యాసమ్మ, అచ్చియమ్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎండిఎం జిల్లా అధ్యక్షులు సుధారాణి

విఆర్‌ఎల హామీలను నెరవేర్చాలని వినతి

ప్రజాశక్తి- వేపాడ

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించి హామీలను నెరవేర్చాలని తహశీల్దార్ జె.రాములమ్మకు శనివారం విఆర్‌ఎలు వినతి పత్రాన్ని అందించారు. గ్రామ రెవెన్యూ సహాయకులకు తక్షణమే పే స్కేలు అమలు చేయాలని, అర్హులైన విఆర్‌ఎలకు ప్రమోషన్ ఇవ్వాలని, ఏళ్ల తరబడి నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్‌ఎలుగా నియమించాలని డిమాండ్ చేశారు. అటెండర్, నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాను 20 నుండి 70 శాతం పెంచాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విఆర్‌ఎలకు కూడా వర్తింపజేయాలని, అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల ఎపి రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గట్టు వెంకన్న, కమిటీ మెంబర్లు జి.రాము, గాడి అప్పారావు, ఎం. మల్లమ్మ, టి. దేవుడు, డి.అశోక్, జి.గురువులు తదితరులు పాల్గొన్నారు.

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలని వినతి

పూసపాటిరేగ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు అయినా విఆర్‌ఎల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని గ్రామ రెవెన్యూ సహాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు తహశీల్దార్ ఎన్.వి.రమణకు సిఐటియు ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బచ్చల సూర్యనారాయణ మాట్లాడుతూ 7 ఏళ్లుగా జీతం పెంపు లేక ఇబ్బందులు పడుతున్నారని, పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకుని వెంటనే పేస్కేలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎలు పాల్గొన్నారు.

వేపాడ: తహశీల్దార్‌కు వినతిస్తున్న విఆర్‌ఎలు

అగ్నివీర్ నియామకాల్లో సత్తా

ప్రజాశక్తి- మెరకముడిదాం

మండలంలో పలు గ్రామాలకు చెందిన ఏడుగురు యువతకు ఆర్మీలోని అగ్నివీర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. బాడాం గ్రామానికి చెందిన రెడ్డి రాకేష్, సిరిదేవిపురం గ్రామానికి చెందిన ఎడ్ల రాజేష్, ఎడ్ల పాపారావు, కిల్లాన తరుణ్, సిరియాలపేట గ్రామానికి చెందిన పొదిలాపు దుర్గాప్రసాద్, కొత్తకర్ర గ్రామానికి చెందిన జాడ రాంబాబు, గాదెల మర్రివలస గ్రామానికి చెందిన గొర్లె వెంకటేష్ ఆర్మీ ఉద్యోగానికి ఎంపికై సత్తా చాటారు. మండలంలో అధిక సంఖ్యలో ఆర్మీ ఉద్యోగాలు సాధించడం పట్ల వారికి గ్రామ సర్పంచులు, పెద్దలు, యువత అభినందనలు తెలిపారు.

ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి- మెరకముడిదాం

మండలంలోని బుధరాయవలస పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆటో డ్రైవర్లకు ఎస్ఐ జె.లోకేష్‌కుమార్ రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు నిలువరించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఆటోలో ఎక్కువ మంది ప్రయాణికులతో అతివేగంగా వెళ్లకుండా ఉన్నట్లు అయితే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా మహాసభను జయప్రదం చేయండి

శృంగవరపుకోట: ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వి.చినబాబు కోరారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస చేతుల మీదగా మహాసభల గోడపత్రికను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ నవంబర్ 27, 28 తేదీలలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు విజయనగరం పట్టణ కేంద్రంలో నిర్వహిస్తామన్నారు. ప్రారంభ సూచికగా 27వ తేదీ ఉదయం 10 గంటలకు విద్యార్థులతో భారీ ఎత్తున ర్యాలీ అనంతరం బహిరంగ సభ ఉంటాయన్నారు. జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రత్నా, మండల అధ్యక్షులు మణి, మండల కమిటి సభ్యులు ప్రవళిక, చరణ్, చిన్న, మహేష్, లక్ష్మణ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కౌలురైతులకు 'సుఖీభవ' ఇవ్వాలి

మెంటాడ: కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం నిధులు తక్షణమే జమ చేసి ఆదుకోవాలని ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కౌలు రైతులు పట్ల నిర్లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వ్యవహరించడం అన్యాయమని అన్నారు. మొదటి విడతలో కౌలు రైతులకు నిధులు జమచేయలేదని, రెండో విడతలోనైనా ఇస్తారని ఆశిస్తే నిరాశే మిగిలిందని చెప్పారు. భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా నూతన కౌలు చట్టం తెస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలకు నోచుకోలేదన్నారు. వాస్తవ సాగుదారులకు, ఈ క్రాప్ జరిగిన వారికి నిధులు జమ చేయలేదన్నారు. మొంథా తుపాను బాధిత రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని, కౌలు రైతులకు అన్ని సంక్షేమ పథకాలూ వర్తింపు చేయాలని కోరారు.

ఎండిఎంపై ప్రత్యేకాధికారి తనిఖీ

ప్రజాశక్తి- సంతకవిటి

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, భోజనం నాణ్యత, పరిశుభ్రత అంశాలను శనివారం మండల ప్రత్యేక అధికారి, డ్వామా పీడీ ఎస్.శారదాదేవి సమగ్రంగా పరిశీలించారు. ఈ మేరకు భోజనం తయారుచేస్తున్న వంటశాలను పరిశీలించారు. పదార్థాల నాణ్యత, వంట పాత్రల పరిశుభ్రత తదితర అంశాలపై వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెనూను కచ్చితంగా అమలు చేయాలన్నారు. భోజనం నాణ్యతపై విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. భోజనంలో ఏమైనా లోపాలుంటే వెంటనే తెలియజేయాలన్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేశారు. విద్యార్థులు తగిన సమాధానం చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉత్తమ ఫలితాలు తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.సురేష్ కుమార్, ఎంఇఒ భాస్కరరావు, ప్రధానోపాధ్యాయులు సాయిశ్వరి, ఉపాధ్యాయులు భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న పీడీ శారదాదేవి

ఏ దేశమేగినా పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - నెల్లిమర్ల

విజయనగరం సాహిత్యానికి పుట్టినిల్లు అని ఇక్కడ మహాకవి గురజాడ వంటి మహానుబావులు పుట్టారని సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డీఎన్ రావు కొనియాడారు. 1904లో సాహిత్యంలో నోబుల్ బహుమతి పొందిన స్పెయిన్ రచయిత జోస్ ఎచేగరే రాసిన నాటకాన్ని ప్రముఖ రచయిత పూలబాల వెంకట్ ప్రసాద్ తెలుగులో 'ఏ దేశమేగినా అనే పేరుతో అనువదించారు. శనివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డి.ఎన్.రావు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వందల ఏళ్ల కిందట భారత్‌లో ఉన్న పరిస్థితులు స్పెయిన్ లో కూడా ప్రతిబింబించేవన్నారు. స్పెయిన్ సంస్కృ, భారతీయ సంస్కృతికి దగ్గరగా ఉంటుందన్నారు. ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ స్పానిష్ భాషలో నోబెల్ బహుమతి గెలుచుకున్న నాటకాన్ని తెలుగులోకి అనువదించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత పూలబాల వెంకట్ ప్రసాద్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, రాజశేఖర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రేమజంట ఆత్మహత్యాయత్నం

ప్రియుడు మృతి

ప్రజాశక్తి- రాజాం

మండలంలోని బొద్దాం గ్రామం సమీప తోటలో శనివారం ప్రేమ జంట ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇందులో ప్రియుడు మృతి చెందగా, ప్రియురాలు చికిత్స పొందుతుంది. రాజాం మండలం వస్త్రపూర్ కాలనీకి చెందిన అబ్బాయి, గరివిడి మండలం దుగ్గివలస గ్రామానికి చెందిన (సాయి) అమ్మాయి ప్రేమించుకున్నారు. పెద్దలు పెళ్లికి అంగీకరించరన్న భయంతో హానికరమైన మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అనంతరం రాజాం ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చారు. వైద్యులు ఇరువురిని మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అబ్బాయి చనిపోగా, అమ్మాయికి మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో విఒఎ దుర్మరణం

రాజాం: మండలంలోని ముద్దాడజోగివలస గ్రామానికి చెందిన విఒఎ కొయ్యాన జగదాంబ(45) శనివారం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. విధులు ముగించుకుని ఇంటికి బయలుదేరిన ఆమెను పెనుబాక వద్ద వెనుక నుంచి వచ్చిన ఇసుక ట్రాక్టర్ బలంగా ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. దహన సంస్కారాల సందర్భంగా సెర్ప్ సంస్థ తరపున రూ.25 వేలను మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఎపిఒ భవాని, సిబ్బంది కలిసి మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం అధికారులు, సంఘం ప్రతినిధులు జగదాంబ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి -కంటోన్మెంట్

నగరంలోని పద్మావతి నగర్ 6వ లైన్ లో విద్యుత్ షాక్ తో శనివారం యువకుడు మృతి చెందాడు. రూరల్ పోలీసుల కథనం ప్రకారం..స్థానిక శివాలయం వీధికి చెందిన ఉప్పలూరి శాల్మన్ రాజు(25) పద్మావతి నగర్ 6 వ లైన్ లో ఒక ఇంట్లో పెయింటింగ్ పనులు చేస్తూ ప్రమాదవ శాత్తు సర్వీస్ వైర్ తగిలి మృతి చెందాడు. మృతుడి భార్య రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ ఐ వి.అశోక్ కుమార్ తెలిపారు.

టిడ్కో కాలనీలో విద్యుత్ వైర్లు చోరీ

ప్రజాశక్తి - బొబ్బిలి

పట్టణ పేదల కోసం ప్రభుత్వం నిర్మిస్తున్న టిడ్కో కాలనీ ఇళ్లకు వైరింగ్ చేసిన విద్యుత్ వైర్లు, ప్యానల్ బోర్డులు చోరీకి గురయ్యాయి. టిడ్కో కాలనీ కాంట్రాక్టర్ ప్రతినిధి గణేష్ ఈ చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పట్టణ సిఐ కె. సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇందిరమ్మ కాలనీకి చెందిన ఐదుగురు వైర్లు, ప్యానల్ బోర్డులు చోరీ చేసినట్లు నిర్ధారించి అరెస్టు చేశారు. చోరీ వైర్లను కొనుగోలు చేసిన ముగ్గురు వ్యాపారులపై కూడా కేసు నమోదు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదు రోజుల శిక్ష

ప్రజాశక్తి- డెంకాడ

ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టు బడిన నలుగురు వ్యక్తులకు శనివారం శిక్ష విధించినట్లు ఎస్ఐ ఎ.సన్యాసినాయుడు అన్నారు. వీరిని ఎక్సైజ్ కోర్టులో హాజరు పర్చగా భోగాపురం మండలానికి చెందిన బోర శివకు ఐదు రోజులు పాటు జైలు శిక్ష విధించారన్నారు. డెంకాడ గ్రామానికి చెందిన సిరిగిడి గౌరీ శంకర్, కరక లక్ష్మణరావు, గుణుపూర్ గ్రామానికి చెందిన మజ్జి అప్పలనాయుడులకు ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధించారని ఎస్ఐ తెలిపారు.

ఎంపికైన కానిస్టేబుళ్లకు శిక్షణ ప్రారంభించాలి

ప్రజాశక్తి- బొబ్బిలి

రాష్ట్ర పోలీస్ శాఖలో కానిస్టేబుల్స్‌గా ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ షెడ్యూల్‌ను తక్షణమే ప్రారంభించాలని కోరుతూ బొబ్బిలి యాదవ్ వీధిలో ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న మాట్లాడుతూ పోలీస్ శాఖలో సుమారు 6,100 యువత నియమామక ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసుకున్నారని, ఫలితాలు వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా శిక్షణపై ఎటువంటి అప్‌డేట్స్ ఇవ్వకపోవడంతో అభ్యర్థులు తీవ్రమైన నిరాశకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, హోంశాఖ మంత్రి అనిత స్పందించి కానిస్టేబుల్స్‌గా నియమితులైన అభ్యర్థులకు తక్షణమే శిక్షణ షెడ్యూల్‌ను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ పట్టణ నాయకులు పి.చిన్న, ఎం.గణేష్, ఎస్.తిరుపతి రావు, ఎన్. కాంతి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - బొబ్బిలి

మున్సిపాలిటీలో మౌలిక సౌకర్యాలు కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ రాంబార్కి శరత్ బాబు అన్నారు. పట్టణంలోని 15వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న కాలువ పనులను శనివారం ఆయన పరిశీలించారు. అన్ని వార్డులలో రోడ్లు, కాలువలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాలువ పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. ఆయనతో మాజీ కౌన్సిలర్లు బి. చిన్నారావు, బి. పార్వతి, టిడిపి నాయకులు శివ ఉన్నారు.

మహిళా సంఘాల ఆర్థిక పరిపుష్టే ధ్యేయం

ప్రజాశక్తి- రేగిడి

గ్రామ మహిళా సంఘాల ఆర్థిక పరిపుష్టే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎపిడి సావిత్రి అన్నారు. రేగిడిలో శనివారం మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చిన యూనిట్లను పరిశీలించి, వారు జీవన ప్రమాణాలు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించారు. రేగిడి అయ్యప్ప వెంకట సాయి స్వయం శక్తి సంఘం పుర్లి లక్ష్మి కిరాణా షాప్, రాజరాజేశ్వరి స్వయం శక్తి సంఘం వారణాసి రవణమ్మ టీస్టాల్ తనిఖీ చేసి వారి ఆర్థిక బలోపేతం అడిగి తెలుసుకున్నారు. ఈ ఇద్దరు ఎన్ని రకాలు అప్పులు తీసున్నారు. ఆ అప్పులు దేనికి దేనికి ఎంత పెట్టుబడి పెట్టారు. ఎంత ఆదాయం వస్తుంది. ఎంతమందికి ఉపాధి కల్పించారు. అని అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు లింకేజి ఆస్తులు, గ్రాండింగ్ ఎస్‌హెచ్‌జి ఎస్‌సిఆర్‌పి యాప్‌లో అప్లోడ్ చేశామని ఎపిఎం బాసిన గోవిందరావు వివరించారు.

మాక్ అసెంబ్లీకి జరజాపుపేట విద్యార్థి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మాక్ అసెంబ్లీకి జరజాపుపేట విద్యార్థి ఎంపికయ్యారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 26న అమరావతి అసెంబ్లీ హాలులో రాష్ట్రస్థాయి విద్యార్థులతో నిర్వహించబోయే మాక్ అసెంబ్లీకి జరజాపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కాళ్ల లోహేంద్ర ఎంపికయ్యారు. ఈ ఏడాది నిర్వహించే ఈ మాక్ అసెంబ్లీ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలపై అవగాహన, రాజ్యాంగ సూత్రాలపై అవగాహన, చర్చలు, వాదనల పట్ల నైపుణ్యం, నాయకత్వ లక్షణాల అభివృద్ధి వంటి అంశాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రిన్సిపాల్ ఎంఎస్ కామేశ్వరి తెలిపారు.

బెల్ట్‌షాపులపై బైండోవర్

ప్రజాశక్తి - పూసపాటిరేగ

భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్ట్‌షాపుల నిర్వహణపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు ఎక్సైజ్ సిఐ వి.రవికుమార్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం బైండోవర్ కార్యక్రమం చేపట్టారు. గతంలో బెల్ట్‌షాపులు నిర్వహించి కేసులు నమోదైనవారు, ప్రస్తుతం అనుమానితులైన వ్యక్తులను బిఎన్ఎస్ యాక్ట్ ప్రకారం బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఏడాదిలోగా వీరు మళ్లీ బెల్ట్‌షాపులు నిర్వహిస్తే రూ. 1 లక్ష జరిమానా, జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. అక్రమ మద్య విక్రయాలను నిర్మూలించేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు.

వినతి అందిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

సమగ్రశిక్ష ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి -వీరఘట్టం

ఉద్యోగ భద్రత కల్పించాలని కల్పించాలని కోరుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎంఇఒలు డి.గౌరినాయుడు, ఆనందరావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. అన్ని కేటగిరీలకు హెచ్ఆర్ పాలసీ, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, ఇపిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యుటీ, హెల్త్ బెనిఫిట్స్ వర్తింపజేయాలని కోరారు. గతంలో జరిగిన సమ్మెలో ఒప్పందాలకు పూర్తిగా అమలు చేయాలని, సమగ్ర శిక్షలోనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్‌చేశారు. సమస్యపై ఈ నెల 24న జిల్లా కేంద్రంలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ప్రసాదరావు, వి.ఉమామహేశ్వరరావు, వి.హైమావతి, కృష్ణకుమార్, యు.స్వాతి, ఎం.నాగేశ్వరరావు, డి.పోలిరాజు, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ఆధార్ శిబిరాలు

ప్రజాశక్తి -కొమరాడ

గురుకుల పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆధార్ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ ఎస్.రమేష్ కోరారు. శనివారం కొమరాడ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం గురుకులంలో ముస్తాబు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ నారాయణస్వామి, ప్రిన్సిపల్ డి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఛైర్మన్ వెంకటప్పలనాయుడు

ధాన్యం కొనుగోలు ప్రారంభం

ప్రజాశక్తి -సీతానగరం

మండలంలోని కాశీపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం సీతానగరం ప్రాజెక్టు ఆయకట్టు ఛైర్మన్ తెంటు వెంకటప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ధాన్యాన్ని నేరుగా రైతు సేవా కేంద్రాల్లో విక్రయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తేలు చంద్రశేఖర రావు, టిడిపి నాయకులు తేలు తిరుపతిరావు, టి.సత్యనారాయణ, టి.స్వామినాయుడు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు మంజూరు

గరుగుబిల్లి : రావుపల్లి, రాయిందొరవలస, చినగుడబ పంచాయతీల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు పక్కా భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు గరుగుబిల్లి పిహెచ్‌సి వైద్యాధికారి ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడించారు. పక్కాభవనాలు నిర్మాణానికి సర్పంచ్‌లకు స్థలం కేటాయించాలని కోరామన్నారు. స్థలాలు కేటాయించిన అనంతరం విలేజ్ హెల్త్ క్లినిక్‌ల భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

ఇ-స్టాంపు విక్రయాల్లో చేతివాటం

ప్రజాశక్తి- మక్కువ

ప్రభుత్వం ఇ-స్టాంపు విక్రయాలను ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించడంతో ఆ నిర్వాహకులు ఆడిందే ఆటగా మారింది. గతంలో నాన్ జ్యుడీషియల్ స్టాంపులు.. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలో ఉండేవి. స్టాంప్‌ల విక్రయాల్లో అవకతవకలు జరుగుతున్నాయనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రయివేటు ఏజెన్సీలకు వీటి విక్రయ బాధ్యతలను అప్పగించింది. దీంతో ఏజెన్సీలు కొంతమంది వ్యక్తులకు ఐడిలు ఇచ్చి మండల కేంద్రాల్లో విక్రయించేందుకు వెసులుబాటు కల్పించింది. ఈ విక్రయానికి గాను ఐదు శాతం కమీషన్ కూడా ఏజెంట్లకు ఇవ్వనుంది. గతంలో వెండర్లు మండలాల్లో స్టాంపులు విక్రయించి స్టాంపులపై ఉన్న ధర కంటే రూ.10 నుండి 20 వరకు అదనంగా వసూలు చేసేవారు. ప్రస్తుత ప్రయివేటు ఏజెన్సీలో అది కమీషన్ వ్యవహారం పరాకాష్టకు చేరింది. శుక్రవారం మక్కువ మండల కేంద్రంలో మధు కంప్యూటర్స్ సెంటర్లో చెముడు గ్రామానికి చెందిన కె.మహేశ్వరరావు పేరిట ఆయన బంధువు రూ.50 ఇ-స్టాంపు కొనుగోలు చేశారు. ఆ స్టాంపుపై అదనంగా మరో 50 రూపాయలు వసూలు చేసిన విషయం శనివారం వెలుగు చూసింది. మక్కువ గ్రామానికి చెందిన ఓ ఇద్దరు వ్యక్తులు దుకాణ తనకాల విషయంలో తీసుకున్న రూ.100 ఇ-స్టాంప్ పేపర్లకు గాను 500 రూపాయలు వసూలు చేశారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఓ తపాలా ఉద్యోగి తన బంధువుల పేరుతో నిర్వహిస్తున్న మీ సేవా కేంద్రంలోనే కాకుండా ఇతర కేంద్రాల్లో కూడా ఇదే తరహా దోపిడీ జరుగుతుందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అవసరాలకు ఇ-స్టాంపులు కొనుగోలు చేయాలంటే సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం పట్టణాలకు కొనుగోలుదారులు వెళ్లాల్సి వస్తోంది. దీన్ని ఆసరాగా తీసుకున్న నిర్వాహకులు విచ్చలవిడిగా దోపిడీకి తెగబడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి ఇ-స్టాంపులు అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

మా పరిధిలోకి రావు

ఇ-స్టాంపు విక్రయాలు ప్రస్తుతం మా పరిధిలోకి రావు. వీటిని ప్రభుత్వం ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించింది. ఏజెన్సీలు కొంతమంది ఏజెంట్లు నియమించుకొని నిర్వహణ చూసుకుంటున్నాయి.

- నాగరాజు, సబ్ రిజిస్ట్రార్, సాలూరు

విచారణ చేపడుతాం

తపాలా శాఖ ఉద్యోగిపై ఇ-స్టాంపు విక్రయాల్లో వస్తున్న ఆరోపణలపై విచారణ చేపడతాం. బిపిఎంలకు వారు విధులు నిర్వహించిన తర్వాత కొన్ని వెసులుబాట్లు ఉన్నాయి.

అధిక ధరకు విక్రయించిన ఇ-స్టాంపు ఇదే

ఇ-స్టాంపుపై ఉన్న ముద్ర ఆ ఉద్యోగిది కాదా? అవునా? అన్న విచారణ చేపడతాం.

- బాబూరావు, పోస్టల్ సూపరింటెండెంట్, పార్వతీపురం

గోతులు పూడ్చుతున్న సభ్యులు

గోతులు పూడ్చివేత

ప్రజాశక్తి -సాలూరు

పట్టణంలోని రహదారుల్లో ఏర్పడిన గోతులను సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యాన సభ్యులు శనివారం పూడ్చే కార్యక్రమం చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలోని రహదారుల్లో గోతులు కప్పలేని పరిస్థితిలో మున్సిపల్ యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం ఉన్నాయి. రాత్రివేళల్లో వాహనదారులు ఈ లోతుల్లో పడి అనేక సార్లు ప్రమాదాలకు గురయ్యారు. ఈ నేపథ్యంలో మానవ సేవే మాధవ సేవ అన్న సత్యసాయి బోధనలను ఆచరణలో స్థానిక సేవాసమితి సభ్యులు చేసి చూపించారు. పట్టణమంతా తిరిగి గోతులను పూడ్చివేశారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

ఎమ్మెల్యే విజయచంద్ర, జగదీశ్వరి

ప్రజాశక్తి -పార్వతీపురం టౌన్

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్‌లో ఆయన ప్రజల సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ మేరకు రోడ్లు, కాలువలు, పింఛన్లు, గృహాలు, భూ సమస్యలపై వినతులు అందాయి. వీటిపై ఆయన స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్

గుమ్మలక్ష్మీపురం : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ ఒక వేదికగా నిలుస్తోందని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి ప్రజలు తాగునీరు, రోడ్లు, సిఎం సహాయ నిధి, తదితర వాటిపై వినతులు ఇచ్చారు. వినతులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.

అర్హులందరికీ జాబ్‌కార్డులు

వీరఘట్టం.. గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపిడిఒ వెంకటరమణ

ప్రజాశక్తి - కురుపాం

అర్హులందరికీ జాబ్‌కార్డులు అందేలా ఉపాధిహామీ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ జె.ఉమామహేశ్వరి అన్నారు. శనివారం మండలంలో రస్తాకుంటుబాయి, గొటివాడ గ్రామాల్లో ఉపాధి హామీ సిబ్బంది నిర్వహించిన ప్రత్యేక సమావేశాల్లో ఆమె మాట్లాడారు. సరైన సమయంలో వేతనాలు చెల్లింపు, కార్డులలో ఉన్న లోపాల సవరణ, కొత్త దరఖాస్తుల స్వీకరణ, వేతనదారుల ఫొటోలు అప్‌డేట్ వంటి అంశాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వీరఘట్టం : ఉపాధి హామీలో అర్హులైన వారికి జాబ్‌కార్డులు మంజూరు చేస్తామని ఎంపిడిఒ బి.వెంకటరమణ తెలిపారు. శనివారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి జాబ్ కార్డు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఇఒ వై.గిరి, ఎపిఒ జి.సత్యంనాయుడు, గ్రామ నాయకులు జామి లక్ష్మీనారాయణ, సింహాచలం, జంపు చంద్రశేఖర్, కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తూముల రమేష్, సుక్క శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

సీతానగరం.. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ అధికారులు

ప్రజాశక్తి -సీతానగరం

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి.పద్మావతి, ఎస్ఐ కె.మురళి శనివారం మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల చెడు వ్యసనాలకు బానిసలు అయితే వారి జీవితాన్ని కోల్పోతారన్నారు. మత్తు పదార్థాలకు యువత అలవాటు పడకూడదని చెప్పారు. ఎవరైనా మత్తుపదార్థాలు వినియోగిస్తే వెంటనే సమాచారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దాలినాయుడు, లెక్చరర్లు రామకృష్ణ, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

కురుపాం : విద్యార్థులు మత్తు పదార్థాలు, చెడు వ్యసనాల వైపు ఆకర్షితులు కాకుండా తమ భవిష్యత్తును సన్మార్గంలో తీర్చిదిద్దుకోవాలని కురుపాం ఎక్సైజ్ సిఐ పి.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే సామాజిక, శారీరక, మానసిక హానికారక ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో డ్రగ్స్, గుట్కా, గంజాయి, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలకు బానిసవుతున్నారని తెలిపారు. విద్యార్థి దశనుండే సక్రమంగా చదువుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ జె. రాజశేఖర్, ఆదర్శ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - కురుపాం

మండలంలోనొ గొటివాడ పంచాయతీలో బోరే బండిగూడలో మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను శనివారం ఎంపిడిఒ జె.ఉమామహేశ్వరి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత కాంట్రాక్టర్‌తో ఆమె మాట్లాడి పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నిర్మాణం ఆలస్యమవడం వల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ ఉమామహేశ్వరి

మాట్లాడుతున్న తహశీల్దార్ భరత్‌కుమార్

14 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ప్రజాశక్తి -మక్కువ

మండలంలో 14 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తహశీల్దార్ భరత్ కుమార్ తెలిపారు. శనివారం చెముడు రైతు సేవా కేంద్రం వద్ద సిఎస్ డిటి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దళారీ వ్యవస్థను నిర్మూలించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎఒ సిహెచ్ భారతి, టిడిపి మండల అధ్యక్షులు జి.వేణుగోపాలనాయుడు, సర్పంచ్ బొంగు రాజేశ్వరి, వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భారీ వాహనాల రాకపోకలు నిలిపేయాలి

ప్రజాశక్తి -కొమరాడ

జంఝావతి ఎడమ కాలువపై భారీ వాహనాల రాకపోకలను నిలిపేయాలని, శిథిలావస్థకు చేరుకున్న గట్టును కాపాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి.. ఇరిగేషన్ అధికారులను కోరారు. శిథిలావస్థకు చేరుకున్న ఎడమ కాలువ గట్టును ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంఝావతి రిజర్వాయర్ ఎడమ కాలువను అర్తం నుండి చంద్రంపేట, పరశు రాంపురం గ్రామాల పొలాలకు నీరందించేలా ఏర్పాటుచేశారని తెలిపారు. కాలువ గట్టు శిథిలావస్థకు చేరడంతో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తే దెబ్బతింటుందన్నారు. జంఝావతి ఇరిగేషన్ అధికారులు గట్టుపైన వాహనాలు నిలిపి చేసి, గోతులన్నీ పూర్తిస్థాయిలో పూడ్చాలని కోరారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

175 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -పార్వతీపురం

స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టరేట్, ఐటిడిఎ ఉద్యోగులకు జిల్లా కేంద్ర ఆసుపత్రి, మహాత్మా గాంధీ కేన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యాన శనివారం నిర్వహించిన వైద్య శిబిరంలో 175 మంది ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని తొలుత కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి, జెసి యశ్వంత్ కుమార్ రెడ్డి, డిఆర్ఒ కె.హేమలత ప్రారంభించారు. డిసిహెచ్ఎస్ జి.నాగభూషణరావు పర్యవేక్షణలో జరిగిన శిబిరంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమం కింద 175 మంది రిజిస్ట్రేషన్ అయ్యారు.

105 మందికి ల్యాబ్ పరీక్షలు, 64 మందికి ఇసిజి, 19 మంది హైపర్ టెన్షన్, 17 మందికి డయాబెటిస్ పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా 41 మందికి ఓరల్ కేన్సర్, 43 మందికి బ్రెస్ట్ కేన్సర్, 20 మందికి సర్వైకల్ కేన్సర్ పరీక్షలు నిర్వహించారు. గుండె విభాగంలో 11 మంది, న్యూరాలజీలో నలుగురు, గ్యాస్ట్రో ఎంటరాలజీలో 8 మందికి రిఫర్ చేశారు.

కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షలను పరిశీలిస్తున్న డిఐఇఒ నాగేశ్వరరావు

నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి

డిఐఇఒ నాగేశ్వరరావు

ప్రజాశక్తి -వీరఘట్టం

ఇంటర్మీడియట్‌లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని డిఐఇఒ వై.నాగేశ్వరరావు సిబ్బందిని ఆదేశించారు. శనివారం వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులు గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యలో మెరుగుపడే విధంగా ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షలను పరిశీలించారు.

అనంతరం కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న భవనాలను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రిన్సిపల్ డిజిఎస్‌వి త్రినాథను ఆదేశించారు. కళాశాల ఆవరణలో ప్రేయర్ విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

మద్యం పారబోత

ప్రజాశక్తి -పాలకొండ

గత నాలుగు నెలల్లో 25 కేసుల్లో పట్టుకున్న 636 లీటర్ల నాటుసారాను, 30 కేసుల్లో సీజ్ చేసిన 232 మద్యం సీసాలను ఎక్సైజ్ స్టేషన్ సమీపంలో శనివారం పారబోశారు. జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎ.సంతోష్ మాట్లాడుతూ సారా విక్రయించినా, బెల్ట్ షాపులు నిర్వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ కె.సూర్యకుమారి, ఎస్ఐలు తిరుపతిరావు, ఫణీంద్రబాబు పాల్గొన్నారు.

మద్యం పారబోస్తున్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది

ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాల సందర్శన

ప్రజాశక్తి -పాచిపెంట

అల్లూరి జిల్లాకు చెందిన రైతుల బృందం పాచిపెంట మండలంలో అమ్మవలస, కేసలి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాలను శనివారం సందర్శించింది. జిల్లా ఇన్‌ఛార్జి ఉమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రైతులు ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను, కూరగాయల నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకృతి సేద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రానున్న రోజులలో రసాయన వ్యవసాయాన్ని తగ్గించి ప్రకృతి సేద్య విస్తీర్ణాన్ని పెంపొందించాలని కోరారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు శ్రీను, విజయ్ పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎఒ తిరుపతిరావు

వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి గుమ్మలక్ష్మీపురం

మండలంలోని ఇరిడి పంచాయతీ పుట్టజమ్ము గ్రామ కూడలిలో నాటు సారా రవాణా చేస్తున్న సవరకోటపాడు గ్రామానికి చెందిన కద్రక రామన్నను అదుపులోకి తీసుకొన్నట్లు ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఆయనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.